


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 204 | కర్నూలు | ఆదివారం ఆగష్టు 24 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

**రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు**
**ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు**
**స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి**
**పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు**






కాకినాడ,ఆగస్ట్23( : వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా వది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డా. స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం.

## సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

**దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది**
**ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి**




న్యూఢిల్లీ,ఆగస్ట్23 సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మా లెక్కలు ఏం తేల్చేది

**మీ లెక్కలు ఇప్పటికే జనం తేల్చారు**
**బట్టలూడదీసినా బుద్ధిరాలేదు: చింతమనేని**



అమరావతి,ఆగస్ట్23 వై నాట్ 175 అంటే వైసీపీ బట్టలు ఊడదీశారు.. జగన్ బట్టలు నైతికంగా ఊడతీశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.. అమరాతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీ నేతలు ఎవర్ని బెదిరిస్తున్నారు..? అని ప్రశ్నించారు.. ఇక, మా గొప్పతనం వల్ల మేం గెలవలేదు... వైసీపీ అరాచకాలు వల్ల గెలిచామని చెప్పుకొచ్చారు.. మా లెక్కలు తేలుస్తారా..? ఏ లెక్కలు ఉన్నాయని తేలుస్తారు? అంటూ మండిపడ్డారు.. వైసీపీకి ప్రజలు రాజకీయ గోరి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్న ఆయన.. దోపిడీదారులకు తమ అండ దండ ఉందని జగన్ నేతృత్వంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు.. జగన్‌ కు, అతని అనుచరులకు కాల్చి ఎక్కడ వాతలు పెట్టకూడదో అక్కడ ప్రజలు వాతలు పెట్టినా బుద్ధిరాలేదని ఫైర్ అయ్యారు.. తాను చేసిన దోపిడీకి భార్యను కేసులో ఇరికించి పారిపోయిన పేర్ని నాని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై నోరుపారేసుకుంటు-న్నాడు.. దోచుకోవడం, దోపిడీ చేయటమే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు చింతమనేని.. అధికారం ముసుగులో చేసిన అరాచక దాడులు మరిచారా? అని ప్రశ్నించిన ఆయన.. చేపల దొంగతానినికి పాల్పడ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతుగా జగన్ అనుచరవర్గమంతా వచ్చింది.. కొల్లేరుకు వలస పక్షులు వచ్చినట్లు- అప్పుడప్పుడు దెందులూరుకు అబ్బయ్య చౌదరి వస్తాడు.. ఎప్పుడు ఎప్పుడు టీ-డీపీలో చేరాలా అని అబ్బయ్య చౌదరి ప్రయత్నిస్తున్నాడు.. ఎన్నికల సమయంల గెలిచి టీ-డీపీలో చేరతానని ప్రచారం చేసుకున్నాడని మండిపడ్డారు.. ఇక, దెందులూరు నియోజకవర్గంలో చేసిన అక్రమాలపై త్వరలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**
**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**
**ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్**

న్యూఢిల్లీ,ఆగస్ట్23 : రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

**ఆందోళన కలిగిస్తున్న కాగ్ నివేదికలు**
**ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు**

అమరావతి,ఆగస్ట్23 ):ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండా[illegible] ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాం[illegible] అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..



## సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

**సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా**
**అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు**
**మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు**

చిత్తూరు,ఆగస్ట్23 ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శుక్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి.. ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను...అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు..

## దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం పంతుల జయంతి... నివాళి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా**



కర్నూలు, ఆగస్టు 23(శ్రీచక్ర): దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పేర్కొన్నారు. దివంగత ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు కలిసి శనివారం జిల్లా పోలీసుకార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడారు. ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , ఆర్ ఐ లు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, ఆర్ ఎస్సైలు , తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఆగస్టు 23 (శ్రీచక్ర): పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ ఎంతమంది పిల్లలు ఉన్నారు ?? ప్రతి రోజు పిల్లలు అంగన్వాడి కేంద్రానికి వస్తున్నారా ?? అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.. పిల్లల ద్వారా కలెక్టర్ రైమ్స్ చెప్పించారు.. పిల్లలకు టీవీ లో రైమ్స్ చూపిస్తున్నారా ?? లేదా?? అని అంగన్వాడి సిబ్బందిని కలెక్టర్ ఆరా తీశారు.. ప్లగ్ బాక్స్ రిపేర్ ఉన్నందున టీవీ పని చేయడం లేదని, అంగన్వాడి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే రిపేర్ చేయించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. గుడ్లు వాసన వస్తుండడంతో,. చెడిపోయిన వాటిని తిరిగి పంపించకుండా ఎందుకు అలాగే పెట్టుకున్నారని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఆరా తీశారు?? ఎన్ని గుడ్లు వచ్చాయి, అందులో ఎన్ని గుడ్లు చెడిపోయాయి అనే నివేదిక తయారుచేసి రిపోర్ట్ తనకు సమర్పించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు.. అనంతరం కిచెన్ ను పరిశీలిస్తూ పిల్లలకు శుచితో, రుచితో మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందచేయాలని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసిల్దార్ వెంకటేష్ నాయక్, అంగన్వాడి సూపర్వైజర్ జరీనా తదితరులు పాల్గొన్నారు..

# నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం

**ప్రైవేటు సంస్థలకు ఎస్టీపీల నిర్వహణ**
**ఖేలో ఇండియా పనులకు ప్రతిపాదనలు పంపండి**
**గ్రీన్ సిటీ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి**
**ఎస్ఎస్ ట్యాంకు వద్ద 135 ఎకరాల భూమికి సర్వే**
**×నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**



కర్నూలు, ఆగస్టు 23(శ్రీచక్ర): నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బలమైన పునాదులు వేసేలా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జమ్మిచెట్టు, సంకల్‌బాగ్, ఓల్డ్ పంప్‌హౌజ్‌ల వద్ద ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ఎస్టీపీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 5 మైదానాల్లో క్రీడా సౌకర్యాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా 5 పార్కులను అభివృద్ధి చేయడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఓఆర్ఆర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అక్కడ నగరపాలక సంస్థకు చెందిన 135 ఎకరాల భూమిని సర్వే చేసి, రక్షణ వలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. మాధవి నగర్ సమీపంలో తాగునీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, మామిదాలపాడులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, నరేష్, గంగాధర్, క్రిష్ణలత, ఏఈలు ప్రవీణ్ కుమార్, వైష్ణవి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**










కర్నూలు, ఆగస్టు 23 (శ్రీచక్ర): గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాగలాపురం గ్రామ శివార్ల నుండి సుంకులమ్మ దేవాలయం వరకు "వర్షాకాల పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆగస్టు మాసంలో"వర్షాకాల పరిశుభ్రత (మొన్సూన్ హైజిన్ )" థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వర్షాకాలంలో డ్రెయిన్లు, కుంటలు, గుంతలు, అలాగే వాడి పడేసిన టైర్స్ లో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వీటిని నివారించాలనీటే ఖచ్చితంగా ఎప్పటికప్పుడు నీటిని తొలగించి, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయడం, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ప్రతిరోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ, డ్రైన్స్ క్లీన్ చేసుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశుభ్రతకు సంబంధించి ఎన్ని కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు.. అప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత కు అధికార యంత్రాంగం, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ మీ చుట్టుపక్కల ఇళ్ళు, వీధులన్నీ కూడా శుభ్రంగా ఉండేలా సహకరించాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఉదయం పూట రోడ్డు శుభ్రం చేస్తారని, అయితే టీ, కాఫీలు తాగి ఎక్కడ అంటే అక్కడ కప్ లు పడి వేయడం ద్వారా మరల చెత్త చెదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయన్నారు. అందు వల్ల ప్రజలు వీధుల్లో చెత్తను డస్ట్ బిన్ లలో వేయాలన్నారు..అలాగే ఇళ్ళలో కూడా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని, చెత్తను అందులో వేసి, పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు..ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, పంచాయితీ కార్యదర్శులు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో నాగులాపురం గ్రామ పంచాయతీ 80 శాతం ప్రజల నుండి సానుకూల స్పందన పొందినందుకు కలెక్టర్ పంచాయతీ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు.. ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో ఎక్కడైనా సిసి రోడ్లు లేకపోతే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, స్ట్రీట్ లైట్స్ ఎక్కడైనా లేకుంటే వేయించాలని, త్రాగునీటి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించాలని, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారు తొలుత జెడ్పీహెచ్ఎస్, పెంచికలపాడు విద్యార్థులకు శుభ్రత ఏ విధంగా పాటించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు.. కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఆగస్టు 23 (శ్రీచక్ర): వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో ఉన్న హౌసింగ్ లే ఔట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ జయలక్ష్మి, శివయ్య అనే లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ళు వేగంగా నిర్మించుకోవాలని, అవసరం ఐతే బ్యాంక్ లతో మాట్లాడి రుణాలు ఇప్పించే విధంగా కూడా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పనులలో పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్, ఎంపిడిఓ లను ఆదేశించారు... లే ఔట్ లో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం కింద రోడ్లు వేయించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్ ను ఆదేశించారు... అదే విధంగా త్రాగు నీటికి సంబంధించిన పైప్ లైన్ ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారిని ఆదేశించారు. అక్కడే ఇళ్ళ నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి వారితో మాట్లాడారు. ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు కలెక్టర్ వారిని అభినందించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసిల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు

**రెవెన్యూ సిబ్బందికి కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక**
**ఆస్తి పన్ను మదింపులో పొరపాట్లు జరిగితే ఉపేక్ష ఉండదు**
**మొండి బకాయిలను వెంటనే రాబట్టాలి**

కర్నూలు, ఆగస్టు 23 (శ్రీచక్ర): రోజురోజుకు పనితీరు మెరుగుపరుచుకుని, మార్పు కనబడేలా చేయాలని కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. అలా జరగకపోతే కఠిన చర్యలు తప్పవని, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ఎక్కడైనా తప్పులు కనబడితే ఉపేక్షించబోమని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌కి ఆదాయం పెంచుకునేందుకు ఆస్తి పన్ను మదింపు కీలకమని, అందులో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో తాను పర్యటించినప్పుడు అవకతవకలు కనబడితే వివరణలు అడగకుండా నేరుగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆస్తి పన్ను, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల లీజుల మొండి బకాయిలను వెంటనే రాబట్టాలని, వినకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిమాండ్లకు తగ్గట్టు పన్ను వసూళ్లు జరగకపోతే, రెండు మూడు సార్లు నోటీసులు ఇచ్చిన తర్వాత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి ఎఫ్ఆర్‌యస్ వేయడం తప్పనిసరి, ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు



# స్త్రీ శక్తి పథకంపై వైసీపీ తప్పుడు ప్రచారం ఫ్లాప్

## హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్




కర్నూలు, ఆగస్టు 23(శ్రీచక్ర): స్త్రీశక్తి పథకంపై వైసీపీ పూర్తిగా తప్పుడు ప్రచారాలు చేస్తోందని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. శనివారం రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయ్యిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు కోటి మందికి పైగా మహిళలు ఈ పథకం వల్ల లాభం పొందినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వకలేక వైసీపీ నేతలు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ వీటిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఇలాంటి వైఖరి వలనే గడిచిన ఎన్నికల్లో వారికి 11 సీట్లు ప్రజలు ఇచ్చారన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతోందన్నారు. ఇప్పటికే 80 శాతం వాగ్దానాలు పూర్తి చేశామని, త్వరలో మరిన్ని అమలుచేస్తామన్నారు. ఇక కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంత్రి టి.జి భరత్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ, షేక్ ఫర్జానా, లక్ష్మీదేవి పాల్గొన్నారు.


## మహిళా జైలు ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూలు లీగల్, ఆగష్టు 23 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి కర్నూలులోని మహిళ కారాగారామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధీలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధిలను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు పరచాలని అన్నారు. జైలు అధికారుల నుంచి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మహిళా ఖైదిలను అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ న్యాయవాది సులోచన పాల్గొన్నారు.

## జాలవడిలో అమావాస్య రోజున శ్రీ భీమరాయ స్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు,





పెద్దకడుబూరు, ఆగస్టు, 23( శ్రీ చక్ర):- పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో శనివారం శ్రావణమాసం ఆఖరి అమావాస్య కావడంతో గ్రామంలోని జాలబడి శ్రీ భీమరాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా శ్రీ భీమరాయ స్వామికి ప్రత్యేకంగా పంచామృత అభిషేకం, బిస్వార్చన, కుంకుమార్చన,ఆకుపూజ, మహా మంగళహారతులు, ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత భక్తాదులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు, మహిళలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దేవాలయం చుట్టూ ప్రక్కలంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు టీ.నాగరాజు స్వామి, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

### శ్రీ రాఘవేంద్రున్ని సన్నిధిలో ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ చంద్రశేఖర్

మంత్రాలయం , ఆగస్ట 23, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ పి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో శనివారం వచ్చారు . వీరికి మఠం అధికారంలో స్వాగతం పలికారు . ముందుగా గ్రామ దేవత మంచాలమ్మన దర్శించుకుని, పూజలు చేసి, మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేష వస్త్రము ,ఫల మంత్రాక్షితలు ,రాఘవేంద్ర స్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ , కానిస్టేబుల్ రంగస్వామి , తదితరులు ఉన్నారు.



# శ్రీమఠంలో అమావాస్య పూజలు






మంత్రాలయం,ఆగస్టు 23,(శ్రీచక్ర ) : ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శనివారం అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, అమావాస్య ను పురస్కరించుకుని, శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి విశేష పూజలు జరిగాయి. మూలబృందావనానికి స్వర్ణ కవచాలు, వివిధ ప్రత్యేక పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అంతకు మృతిక బృందావనాన్ని స్వర్ణపల్లకి ఉంచి మఠం ప్రాకారంలో ఊరేగించారు. అనంతరం శ్రీ మూల రామదేవతలకు దూప, దీప , నైవేద్యాలు సమర్పించి , ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ముందుగా తుంగభద్ర నదిలో పుణ్య స్నానాలు చేసి గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలను ఇచ్చి ఆశీర్వదించారు. సాయంత్రం ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాదరాయులను స్వర్ణ పల్లకి, గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాల పై ఉంచి, మఠం ప్రాకారంలో మేళ తాళాలు, అశేష భక్తుల హర్షధ్వనులు మధ్య వైభవంగా ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు, పండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విభజించి పాలించడమే మోడీ,చంద్రబాబుల వ్యూహం

## మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్..,



కోట ఆగస్థు 23 (శ్రీ చక్ర): అణగారిన కులాలను అణగదొక్కేందుకు విభజన చట్టాన్ని తీసుకొచ్చి వారి అరాచకాలను ప్రశ్నించకుండా కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు దళితులను విడదీసి పాలన చేస్తున్నారని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా.మోహన్ అన్నారు.శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద దళిత నాయకులు అందరూ కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన దేశం అయినప్పటికీ దళితులు ఇప్పటికీ అనగదొక్కబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విధానాలను పక్కనపెట్టి దేశంలోనూ రాష్ట్రంలోనూ వాళ్లకు ఎదురు లేకుండా చేసుకోవడమే ముఖ్య అజెండాగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పాలన చేస్తున్నారని దళితుల మధ్య చిచ్చుపెట్టి వారిని విడదీసి వారి మధ్య సఖ్యత లేకుండా బలహీనులు చేయడమే వారి వ్యూహం వారు దళితుల మధ్య విభజించి పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తున్నారని అన్నారు.దళితులందరూ కలిసికట్టుగా పోరాడి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు .భారత దేశ విలువల్ని భారత దేశ అభ్యున్నతిని కూలదోచేందుకే మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందుకునే ప్రతిపక్షాలను అణగదొక్కే బిల్లును ప్రవేశపెట్టారని 30 రోజులు జైల్లో ఉంటే వారు ప్రజా ప్రతినిధులుగా అనర్హులంటూ తీసుకొచ్చిన బిల్లులో దేశానికి దేశ ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గపు రాజకీయాలను బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని చూస్తుందని దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట దళిత సంఘ నాయకులు మీజూరు. మాధవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కే.జే జే రావు ఆధ్వర్యంలో పకడ్బందీగా భూ రీ సర్వే



కోట ఆగస్థు 23 (శ్రీ చక్ర): : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండో దశ సమగ్ర భూ రీ సర్వేను అధికారులు బాధ్యతతో నిర్వర్తిస్తున్నారు.ఈ నేపథ్యంలో కోట మండలంలోని కోట పట్టణం, నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామాల్లో శనివారం నిర్వహించిన రీ సర్వే లో తహసీల్దార్ కే.జే జే రావు పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన గ్రామ సభలో పలు విషయాలును చర్చించారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ భూములను కాపాడడానికి రెండో దశ రీ సర్వే చేపడుతోందని చెప్పారు.రెవెన్యూ, గ్రామ సచివాలయ ఉద్యోగులు రీ సర్వే ద్వారా ప్రభుత్వ భూములు కాపాడడానికి కృషి చేయాలని కోరారు.ముఖ్యంగా గ్రామ కంఠాలు,ప్రభుత్వ,దేవాదాయ భూముల విషయంలో అధికారులు సమగ్ర సర్వే చేసి నివేదికలను రూపొందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్, మండల సర్వేయర్ గోపిరెడ్డి,వి ఆర్ ఓ రమణయ్య,ఎంపిటిసి దారా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలి.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం.రామచంద్రపురంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

రామచంద్రపురం, ఆగస్టు 23(శ్రీచక్ర) సమాజాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తూ, ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు కలిగిస్తున్న ప్లాస్టిక్ నిరోధానికి ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీ దేవి, మంత్రి సుభాష్ తండ్రి సత్యం పిలుపునిచ్చారు. శనివారం రామచంద్రపురంలో ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్లో జరిగిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఇరువురు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత సత్యం మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, పరిసరాల పరిశుభ్రత ద్వారానే మంచి ఆరోగ్యం అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నాడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వంతో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి నడుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, సమాజాన్ని కూడా ఆరోగ్యవంతంగా చేసినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎన్ని సంపదలున్న ఆరోగ్యం లేకుంటే శూన్యమన్నారు. ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఆటోమొబైల్ లాబరేటరీ, ఎలక్ట్రానిక్స్ లాబరేటరీ లను ముఖ్యఅతిధుల చేతులు మీదుగా ప్రారంభించారు. పచ్చదనం పరిశుభ్రత కోసం హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఇ శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, చందమామ వాసు, ఫణి తేజ, తదితర నాయకులు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వివి సత్యనారాయణమూర్తి, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి




మంత్రాలయం , ఆగస్టు 23, (శ్రీచక్ర) : స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర లో ప్రజల అందరూ భాగస్వాములు కావాలని ఎంపిడిఓ నూర్జహాన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం లో స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యాలయం నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ప్లాస్టిక్ కాలుష్యము కు అంతం అనే నినాదంతో ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రాఘవేంద్ర కూడలిలో ఆమె మాట్లాడుతూ ప్రజల తమ ఇంటి ప్రాంతంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి





మంత్రాలయం, ఆగస్టు 23,(శ్రీచక్ర) : అమావాస్య ను పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి శనివారం మంత్రాలయం కు వచ్చారు. వీరికి టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ ,టీడీపీ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు అమర్నథ్ రెడ్డి , టీడీపీ నాయకులు ఎల్లారెడ్డి , హందే హనుమంతు ,భరద్వాజ్ శెట్టి , వట్టెప్ప చిన్న సుంకప్ప , వట్టెప్ప నరసింహులు , చిన్నభీమ , విజయరామిరెడ్డి , సున్నం రఘు , రామకృష్ణ , చెట్నెహాళ్ళి తిక్కస్వామి , కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

# ఏ ఎమ్ సి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానం



కోట ఆగస్ట 23 (శ్రీ చక్ర) : కోట,వాకాడు, చిట్టమూరు మండలాలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణం స్వీకార మహోత్సవం సందర్భంగా ఆహ్వానం పత్రికను శనివారం ఊనుగుంట పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు నల్లప రెడ్డి జగన్మోహన్ రెడ్డి ని తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,ఏ ఎమ్ సి చైర్మన్ ప్రమీల, ఎమ్ పి టి సి దారా సురేష్ లు కలిసి ఆహ్వానం పలికారు.ఈ నెల 25 వ తేదీన ఏ ఎమ్ సి చైర్మన్ పదవికి ప్రమాణ స్వీకారం జరుగబోతుంది.ఈ సందర్బంగా ఆహ్వాన పత్రికను అందజేస్తున్నట్లు నాయకులు తెలియజేశారు.ఆహ్వాన పత్రికను అందజేసే వారిలో తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్,మండలం ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,నాయబ్ భాషా,తదితరులు ఉన్నారు.

## పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి కి ఘన సన్మానం

కోట ఆగస్థు 23 (శ్రీ చక్ర): వాకాడు ఏఎంసి మాజీ చైర్మన్,టిడిపి నాయకుడు పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి కి ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ వాకాడు డిపో గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.మీజూరు చిన్న చెంగయ్య ,రాయపు పోలయ్య, ఇన్నమాల సురేష్,పాల ఉమామహేశ్వర రావు,మీజూరు చంద్ర ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ లో గగన్ యాన్

నెల్లూరు, ఆగస్టు 23, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగాన్ని రెడీ అవుతోంది. మరో మైలు రాయిని అధిగమించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. మిషన్ గగన్‌యాన్‌కు సంబంధించి ఇస్రో పెద్ద అప్‌డేట్ ఇచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో గగన్‌యాన్-జి1ని ప్రయోగించనున్నట్లు ఇస్రో చీఫ్ వి. నారాయణన్ తెలిపారు.నాలుగు నెలల్లో ఈ రంగంలో అనేక విజయాలు సాధించామని నారాయణన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఈ ఏడాది చివరిలో, బహుశా డిసెంబర్‌లో మొదటి మానవరహిత మిషన్ జి1ను ప్రయోగించనున్నారు. అర్ధ-మానవుడిలా కనిపించే వ్యోమిత్ర కూడా అందులో ఎగురుతారని ఆయన అన్నారు. భారత్ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో గగన్‌యాన్ ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. విజయవంతమైన



ఆక్సియం-4 మిషన్ నుండి ఇటీవలే తిరిగి వచ్చిన శుభఆన్షు శుక్లా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం అనుభవం భారతదేశ సొంత గగన్‌యాన్ మిషన్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.గగన్‌యాన్‌కు సంబంధించిన అనేక ప్రయోగాత్మక ప్రయోగాలను చేపట్టి విజయం సాధించింది. అందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపే దిశలో ఇస్రో మరో అడుగు ముందుకు వేస్తోంది .ఈ నేపథ్యంలోనే గగన్‌యాన్ ఉ1 ప్రయోగాత్మక రాకెట్ ప్రయోగాన్ని 2025 చివరి మాసంలో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి ఉ1 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది. అదేవిధంగా ఈ గగన్ యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి గగన్‌యాన్ ఉ1, గగన్‌యాన్ ఉ2, గగన్‌యాన్ ఉ3 లాంటి రాకెట్ ప్రయోగాలను కూడా 2026లో చేపట్టేందుకు ఇస్రో ఒక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.అలాగే 2027 వ సంవత్సరంలో గగన్‌యాన్ భారత్ తొలి మ్యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఒక రోబోను తయారుచేసి ఈ రాకెట్ ప్రయోగంలో అమర్చి అంతరిక్షంలో పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అంతరిక్షంలోకి మానవులను పంపే ముందుగా ఈ రోబోను పంపి అక్కడ వివిధ పరిశోధనలు చేసి, ఆ సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందజేస్తుంది. అంతరిక్షంలోకి పంపిన రోబో హిందీ, ఇంగ్లీష్ భాషలలో పరిశోధనలు చేసిన సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందిస్తుంది. అంతరిక్షంలోకి వెళ్ళాక అక్కడ వ్యోమగాములు ఎలాంటి వాతావరణ పరిస్థితులను తట్టుకునే వీలు ఉంటుందన్న అంశాలపై కూడా ఈ రోబో అధ్యయనం చేసి శాస్త్రవేత్తలకు తెలియజేస్తుంది. గగన్‌యాన్ ప్రధాన ప్రయోగానికి ముందుగా అంటే 2027 లో రాకెట్ ప్రయోగంలో రోబోను అమర్చి ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శ్రీకారం చుట్టింది. మ్యాన్ మిషన్ సక్సెస్ చేయడం అంటే భూమి నుంచి అంతరిక్షంలోకి వాహక నౌక వెళ్లడమే కాదు.. అంతరిక్షంలో పరిశోధనలు పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి భూమి మీదకు క్షేమంగా రావడమే ప్రయోగం పూర్తి విజయంగా చూడాల్సి ఉంటుంది.ఇందుకోసమే ఇస్రో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో గగన్‌యాన్ మిషన్ చేపడుతున్న సందర్భంలో ప్రతి దశను సొంతంగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టి అన్ని రకాలుగా పరీక్షలు చేపడుతోంది. అంతరిక్ష నుంచి భూమికి తిరిగి వచ్చేటప్పుడు వ్యోమగామిలు ప్రయాణించే క్యాప్సిల్ క్షేమంగా భూమి మీదకు తీసుకురావడం కూడా అత్యంత కీలకం.. కాబట్టి ప్రయోగాన్ని చేపట్టి భూమి నుంచి అంతరిక్షంలోకి వెళ్లడం మొదలు పరిశోధన పూర్తయ్యాక తిరిగి భూమి మీదకు క్షేమంగా వచ్చేవరకు అన్ని దశలను ఎప్పటికప్పుడు విజయవంతంగా పరీక్షలు చేపడుతోంది ఇస్రో.

# జగన్ జైలు రన్

విజయవాడ, ఆగస్టు 23,అధికారం పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలంతా వివిధ కేసుల్లో జైలుకు వెళ్తున్నారు. వల్లభనేని వంశీ నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి వరకూ చాలా మంది నేతలు జైళ్లకు వెళ్లారు. వారందర్నీ జగన్ ఆయా జైళ్లకు వెళ్లి పరామర్శించారు. పోసాని వంటి కొంత మందిని పరామర్శించలేదు. అదే సమయంలో లిక్కర్ స్కామ్ లో అరెస్టయిన వారెవర్నీ పరామర్శించలేదు. ఈ కేసులో అరెస్టు అయిన వారందరూ జగన్‌కు అత్యంత సన్నిహితులే. మిథున్ రెడ్డి .. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయనకు లిక్కర్ కేసుతో ఏం సంబంధం లేదని జగన్ పలుమార్లు ప్రెస్మీట్లలో చెప్పారు. అయితే సుప్రీంకోర్టులోనూ ఊరట లభించకపోవడంతో చివరికి రాజంపేట ఎంపీ అరెస్టు కావాల్సి వచ్చింది. కానీ జగన్మోహన్ రెడ్డి ఇప్పటి వరకూ ఆయనను పరామర్శించలేదు. ఇరవై ఐదో తేదీన జగన్ .. మిథున్ రెడ్డిని పరామర్శించేందుకు రాజమండ్రి వస్తారని బొత్స సత్యనారాయణ ప్రకటించారు. కానీ ఒక్క రోజులోనే ఆ ప్రోగ్రాం క్యాన్సిల్ అయినట్లుగా బొత్స ప్రకటించారు. ఇక జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా పని చేసిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలను కూడా జగన్ పరామర్శించలేదు. వారిద్దరూ జగన్ కు అత్యంత సన్నిహితులు. ధనుంజయ్ రెడ్డి.. జగన్ సీఎంగా ఉన్న ఐదు సంవతర్సాల పాటు సీఎంవోలో చక్రం తిప్పారని అంటారు. అన్ని పనులు ఆయన చేతుల మీదుగానే జరిగేవని చెబుతారు. అలాంటి ధనుంజయ్ రెడ్డి అరెస్టు అయినా జగన్.. జైలుకు వెళ్లి పరామర్శించలేదు. కృష్ణమోహన్ రెడ్డి కూడా జగన్‌కు సన్నిహితులే. వీరిని కూడా ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు వస్తున్నాయి. లిక్కర్ కేసులో జగన్మోహన్ రెడ్డి పేరు కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. సిట్ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌లో జగన్ ప్రస్తావన ఉంది. అసలు ఈ లిక్కర్ స్కామ్‌లో అంతిమ లబ్దిదారుడు జగన్మోహన్ రెడ్డేనని సిట్ చెబుతోంది. ఇలాంటి సమయంలో లిక్కర్ కేసు నిందితుల్ని పరామర్శించకపోవడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందంటున్నారు. వారిని పరామర్శిస్తే అందరూ కలిసి ప్లాన్ చేశారని.. అందుకే వారి కోసం జైలుకు వచ్చారని ప్రచారం జరిగే అవకాశం ఉందని వైసీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. లాయర్లు, న్యాయనిపుణుల సూచనల మేరకే జగన్.. తనకు అత్యంత ఆత్మీయులు అయినప్పటికీ లిక్కర్ కేసు నిందితుల్ని జైలుకు వెళ్లి పరామర్శించడం లేదని చెబుతున్నారు. అయితే

## కొంత మందికే పరామర్శ

టీడీపీ నేతలు మాత్రం జగన్మోహన్ రెడ్డి అందర్నీ బలి చేసి తాను తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి పదమూడు నెలలు కావస్తుంది. ఈ పదమూడు నెలల్లో పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు ఏమైనా తీసుకున్నారంటే ఏమీ లేదనే చెప్పాలి. ప్రభుత్వ నిర్ణయాలు, హామీలు అమలు చేయకపోవడంపై నిరసనలు వ్యక్తం చేయడం మినహా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయా? అంటే శూన్యమే అని చెప్పాలి. వైసీపీ అధినేత వైఎస్ జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి నెలలో రెండు సార్లు రావడం అందుబాటులో ఉన్న నేతలతో సమావేశం కావడం మినహా మరే రకమైన కార్యక్రమాలను చేపట్టలేదు. ఇక రైతుల సమస్యలపై జిల్లాలకు వెళ్లి వారి బాగోగులను తెలుసుకోవడం, అక్రమ కేసుల్లో ఇరుక్కున్న పార్టీ నేతలను పరామర్శించడం వంటి వాటితో సరిపెట్టేశారు. ఇక ఓటమిచెందిన తొలి నాళ్లలో ముఖ్య కార్యకర్తలతో జగన్ ముఖాముఖి అని హడావిడి చేసినా ఒకటి రెండు జిల్లాలతోనే సరిపెట్టేశారు. అందులోనూ స్థానికసంస్థల ప్రతినిధులు అధికార పార్టీకి వెళ్లకుండా ఉండేందుకు తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశాలు పెట్టి పార్టీలో కొనసాగితే రాజకీయ భవిష్యత్ ఉంటుందని భరోసా ఇచ్చారు. నిజానికి 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలయిన తర్వాత చంద్రబాబు ఊరికే కూర్చోలేదు. జిల్లాలను పర్యటించారు.నేరుగా జిల్లాలకే వెళ్లిన చంద్రబాబు నేతలు,కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఇప్పుడు ఓటమి భవిష్యత్ విజయానికి నాంది అని చెప్పి క్యాడర్ లో ధైర్యం నింపడంలో నాడు చంద్రబాబునాయుడు సక్సెస్ అయ్యారు. కానీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఎలా ఉన్నారో.. కోల్పోయినప్పుడు కూడా అదే స్థాయిలో తాడేపల్లి పార్టీ కార్యాలయాన్ని వీడటం లేదు. పాదయాత్ర చేస్తారనని అంటున్నాఅందుకు చాలా సమయం ఉంది. కానీ అంతకంటే ముందుగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించాలి. జిల్లా కేంద్రాల్లో అన్ని నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలు,నేతలను పిలిచి మాట్లాడాలి. వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం చేసిన తప్పులను వారి నుంచి తెలుసుకోవాలి. ఓపిగ్గా వినాలి. మరొకసారి అధికారంలోకి వస్తే అలాంటి తప్పులు దొర్లవన్నహామీ వారికి అక్కడే ఇవ్వగలిగాలి. అంతేకాని అధికారంలో ఉన్నప్పటి లాగానే కోటరీ మధ్య చిక్కుకుంటే పరిస్థితుల్లో మార్పు రాదన్న విషయం జగన్ గుర్తించాలన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి నేను ఉన్నాను.. నేను విన్నానంటూ జనం మధ్య నాడు వెళ్లినట్లే ఇప్పుడు క్యాడర్ మధ్యకు వైసీపీ చీఫ్ వెళ్లాల్సి ఉంది.

# బదిలీల్లో కులం రంగులు

శ్రీకాకుళం, ఆగస్టు 23, శ్రీకాకుళం జిల్లాలో వివాదాస్పదమైన ఓ కేజీబీవీ ప్రిన్సిపాల్ బదిలీ కొత్త మలుపు తిరిగింది. జిల్లాలో ఎప్పటి నుంచి నలుగుతున్న కళింగ వర్సెస్ వెలమ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ బదిలీ వ్యవహారంపై స్పందించిన దువ్వాడ శ్రీనివాస్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. కళింగ నాయకులను తొక్కేస్తున్నారని ఆరోపించారు. ఇది జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం ప్రశాంతతకు మారు పేరు. అక్కడ రాజకీయం కూడా అంతే కూల్‌గా ఉంటుంది. వివాదాలు పెద్దగా ఉండవు. కానీ ఈ మధ్య కాలంలో అమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. లోలుగు కేజీబీవీలో పని చేస్తున్న ప్రిన్సిపాల్ బదిలీ ఆయన మెడకు చుట్టుకుంది. ఆమెను కంచిలి కేజీబీవీకి బదిలీ చేయడంతో వివాదం రాజుకుంది. తనపై కక్ష పూరితంగా ఎమ్మెల్యే సిఫార్సుతోనే తనను బదిలీ చేశారని ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోపించారు. అంతే కాకుండా ఆమె ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. సౌమ్య ఆత్మహత్యాయత్నంతో వివాదం రాజకీయ రంగు పులుముకుంది. వైసీపీ దీన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కూన రవికుమార్‌ను టార్గెట్ చేసింది. అధికారంలో ఉన్నామనే అహంకారంతో విచ్చలవిడిగా ఉద్యోగులపై కక్షసాధింపులకు దిగుతున్నారని వైసీపీ అనుకూల మీడియా స్టోరీలు ప్రచురించింది. ఇప్పటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా లేని ధర్మాన కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారు.కట్ చేస్తే సీన్‌లోకి వైసీపీ బహిష్కృత నేత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వచ్చారు. కూన రవికుమార్‌కు ఆయన మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అలాంటి బదిలీల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉండే ఎవరైనా ఉద్యోగాల్లో చేరుతారని చెప్పుకొచ్చారు. కానీ సౌమ్య విషయంలో రాద్ధాంతం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని చెప్పుకొచ్చారు.అటు కింజరాపు, ఇటు ధర్మాన ఫ్యామిలీపై దువ్వాడ శ్రీనివాస్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.”జిల్లాలో వారం రోజులుగా ఒక ట్రాన్స్‌ఫర్ చర్చనీయాంశంగా మారింది. ఒక ట్రాన్స్‌ఫర్ కోసం ఇంత రచ్చ జరగడం ఎప్పుడూ చూడలేదు. కలెక్టర్ చేసిన ట్రాన్స్‌ఫర్‌పై ఎందుకు రచ్చ జరుగుతోంది. ట్రాన్స్‌ఫర్ సహజమే కదా. మరి ఇది ఎందుకు పొలిటికల్ వార్‌లా మారింది. కులాల ప్రస్తావన ఎందుకు వచ్చింది. దాడులు ఎందుకు జరుగుతున్నాయి? తటస్థ ఎమ్మెల్సీగా పరిశీలిస్తే చాలా విషయాలు వెలుగు చూశాయి. జిల్లావ్యాప్తంగా ఒక కులంపై దాడులు జరుగుతున్నాయి. టెక్కలి నియోజకవర్గంలో మరింత ఎక్కువగా ఉంది. అటెండర్ నుంచి ఆర్డీవో వరకు ఒక కులం వాళ్లే ఉన్నారు. అది మంత్రి కులానికి చెందిన వారు. మిగతా కులాలపై వేధింపులు సర్వసాధారణమైపోయాయి. నియంత్రుత్వపాలన సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. “ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళింగ కులానికి చెందిన నాయకులు ఎదుగుదల చూడలే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు దువ్వాడ శ్రీనివాస్. మంత్రి అచ్చెన్న చెప్పిన వెంటనే కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారని ఆరోపించారు. అచెన్న బాధితుడైన అధికారిని మాత్రం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ఆయన ఏమన్నారంటే” మంత్రి అచ్చెన్న నిర్వాకం అందరికీ తెలిసిందే. వ్యవసాయ పనిముట్లు ఇచ్చే కంపెనీలతో డైరెక్ట్ మీటింగ్ పెట్టమని పేషీలో ఉన్న రాజమోహన్‌పై ఒత్తిడి తెచ్చారు. అది ఆయన చేయలేక ఒత్తిడి భరించలేక లెటర్ సెలవుపై వెళ్లిపోయారు. దీనిపై కృష్ణదాస్ ఏం చేస్తున్నారు. ఆయన్ని ఎందుకు పరామర్శించలేదు. అచ్చెన్న చెప్పాడని సౌమ్యను పరామర్శించారు. రాజమోహన్ అనుభవించింది మానసిక ఒత్తిడి కాదా... మంత్రి అచ్చెన్నపై విమర్శలు చేయరా. ఎందుకు ఒకే కులాన్ని టార్గెట్ చేస్తున్నారు.” కులాన్ని టార్గెట్ చేస్తున్నారని తమ బుర్రల్లోకి వెళ్తే మాత్రం గేమ్ స్టార్ట్ చేస్తామని ధర్మాన, అచ్చెన్నకు వార్నింగ్ ఇచ్చారు దువ్వాడ. “ఎవడిపై రౌడీయిజం చేయాలని అనుకుంటున్నారు. ఇదే జరిగితే అది మా బుర్రల్లోకి ఎక్కింది అంటే మాత్రం కచ్చితంగా ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్, అచ్చెన్నకు వార్నింగ్ ఇస్తున్నాను. మేం గేమ్ స్టార్ట్ చేస్తాం. మరో ఉద్యమం ప్రారంభమవుతుంది. జాతికి నష్టం జరుగుతుంటే కచ్చితంగా నేను నిలబడతాను. ఆ జాతితోపాటు మిగతా కులాలను అన్నింటినీ ఏకం చేస్తాం. ప్రాణత్యాగాలు చేయడానికైనా సిద్ధం. కొందరు చీడపురుగులను వాడుకొని కులంలో చిచ్చు రేపాలని చూస్తారు. వారిని కూడా టార్గెట్ చేస్తాం. కళింగ జాగృతి కోసం ముందడుగు వేస్తాం. కళింగ కులస్తుడిని కాబట్టే వైసీపీ నుంచి తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు దువ్వాడ. తాను ఉన్నన్ని రోజులు వారికి మనుగడ ఉండదనే ఈ చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అయినా తాను వెనక్కి తగ్గబోనని అన్నారు. “నేను కళింగ కులానికి చెందిన వాడినని సస్పెండ్ చేశారు. స్పీడ్‌గా ఉంటానని సస్పెండ్ చేశారు. నేను ఉంటే వారి ఉనికి ఉండదని సస్పెండ్ చేశారు. నన్ను ఎదుర్కొని దమ్ము లేక సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేస్తే హైదరాబాద్ వెళ్లి బట్టలు మడత పెట్టుకుంటానని అనుకున్నారు. కానీ రాజకీయాలలో మడతేయడానికి వచ్చాను. కులాన్ని వాడుకోవాలనుకుంటే ఎప్పుడో వాడుకునే వాడిని. ఇప్పుడు మాత్రం అన్ని కులాలను వాడుకుంటాను. అన్ని కులాలకు నాయకత్వం వహిస్తాను.

## హెచ్చరికలతో సరా

విజయవాడ, ఆగస్టు 23, మధ్యకాలంలో టీడీపీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు చాలా ఎక్కువగా వాడుతున్న పదం నేను “95 నాటి చంద్రబాబుని.. ఎవరి అలసత్వాన్ని ఉపేక్షించను “అని. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అప్పటి స్ట్రిక్ట్ చంద్రబాబు మళ్లీ కనబడడం కష్టమేనా అని అనుమానాలు వస్తున్నాయి. వరుస పెట్టి పార్టీ నాయకులు వివాదాల్లో చిక్కుకుంటున్నా కొంతమంది హద్దు దాటి ప్రవర్తిస్తున్నా చంద్రబాబు హెచ్చరికలు వరకు మాత్రమే పరిమితం అయిపోతున్నారా అన్న చర్చ పార్టీ వర్గాల్లో సైతం మొదలైంది.ఈ ఒక్క నెలలోనే టిడిపి నాయకులు నాలుగు పెద్ద వివాదాల్లో చిక్కుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమా రిలీజ్ అవుతుంటే ఆ సినిమాను ఆడనివ్వం అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్ ప్రసాద్ హెచ్చరిస్తున్నట్టుగా ఉన్న ఆడియో రిలీజ్ అయింది. అందులో వాడిన దుర్భాషలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్ని తీవ్రంగా బాధపెట్టాయి. దానితో వాళ్ళు నిరసనలకి దిగారు. ఆడియో తనది కాదని ఎమ్మెల్యే ఎంత చెప్పినా చాలామంది అది ఆయనదే అని నమ్ముతున్నారు. చంద్రబాబు సైతం ఎమ్మెల్యేని పిలిపించి మందలించారు. కానీ ఇప్పటికీ ఆ వివాదం చల్లబడలేదు. నెల్లూరు అరుణ విషయం పార్టీ ఇమేజ్‌ను బాగా దెబ్బతీసింది. ఆమె సన్నిహితుడు యావజ్జీవ ఖైదీ శ్రీకాంత్‌కి పెరోల్ లభించేలా ఇద్దరు టిడిపి ఎమ్మెల్యేలు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. అది అటు ఇటు తిరిగి ఏకంగా హోంశాఖకు అంటుకుంది. ప్రస్తుతం శ్రీకాంత్ తిరిగి జైలుకు వెళ్లిపోగా అరుణ కూడా అరెస్టు అయింది. దీనిపై హోంమంత్రి స్వయంగా మీడియాకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తమను వేధిస్తున్నాడు అంటూ ఒక మహిళ మీడియా ముందుకు వచ్చారు. అసభ్యకరమైన వేధింపులు ఎదుర్కొన్నామని ఆరోపణలు చేశారు. దీని ఎమ్మెల్యే స్పందిస్తూ తనపై జరిగిన కుట్రగా ఖండించారు. ఇవన్నీ కూడా ఇండైరెక్టుగానో లేక ఆడియోలపరం గానో నేతలు వివాదాల్లో చిక్కుకున్నవి. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్ని పరిధిలూ దాటేశారు. విధుల్లో ఉన్న అటవీ సిబ్బందిపై తన అనుచరులతోపాటు దాడి చేసినట్టున్న విజువల్స్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిలో అటవీశాఖ డైరెక్ట్ గా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతిలో ఉంది. దీనితో ఆయన సీరియస్ అయ్యారు. మరోవైపు సీఎం చంద్రబాబు కూడా ఎవరిని వదిలిపెట్టొద్దంటూ పోలీసులను ఆదేశించడంతో ఎమ్మెల్యేపై కేసు నమోదైంది. ఈ నాలుగు వివాదాలు ఒక్క నెలలోనే బయటపడడం అనేది ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలలో కొంతమంది ఎంత లెక్క చేయకుండా ప్రవర్తిస్తున్నారో అన్న నిజాన్ని బయటపెట్టింది. ఇలాంటి వివాదాలు వరుస పెట్టి బయటపడుతున్నా “చంద్రబాబు మండిపడ్డారు “ “నేతల్ని హెచ్చరించారు “ ఇలాంటి హెడ్డింగ్స్‌కి వార్తలు పరిమితం అవుతున్నాయి తప్ప ఆయన తనదైన శైలిలో యాక్షన్ తీసుకున్న సూచనలు కనిపించడం లేదు. 2024లో గెలిచి పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో అసభ్యకరమైన వీడియోలో కనిపించినందుకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు చంద్రబాబు. అలాంటి ఫైర్‌నే తెలుగు ప్రజలు చంద్రబాబు నుంచి ఎదురుచూసేది.నిజంగానే 1995-99 మధ్య చంద్రబాబు అంటే స్ట్రిక్ట్ పొలిటీషియన్, క్రమశిక్షణ కలిగిన అడ్మినిస్ట్రేటర్‌గా దేశవ్యాప్తంగా పేరు ఉండేది. ఆయన కూడా అది గమనించి “తాను 95మోడల్ చంద్రబాబు “గానే పని చేస్తానని పదేపదే చెబుతున్నారు. కానీ గ్రౌండ్ రియాల్టీ అలా కనిపించడం లేదన్న వాదన ఉంది. ఆయన మనసులో ఏముందో తెలియదు గానీ పార్టీ క్రమశిక్షణపరంగా సామాన్య తెలుగు ప్రజలు ఎదురుచూస్తున్న చంద్రబాబు పనితీరు ఇదైతే మాత్రం కాదు అనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# కోట లో పారిశుద్ధ్య పనులు పరిశీలన



కోట ఆగస్ఠు 23 (శ్రీ చక్ర): కోట పంచాయితీలో పలుచోట్ల ఆదిత్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం డీఎల్డీవో వాణి రెడ్డి పర్యవేక్షణలో ఆయా పారిశుధ్య పనులను క్షున్నంగా తనిఖీ చేశారు. అదేవిధంగా కోట పంచాయతీలో ప్రధానమైన రహదారుల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీ సెక్రటరీకి,పారిశుద్ధ్య కార్మికులకు తెలిపారు.ప్రతి పంచాయతీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనుల్లో అప్రమత్తంగా ఉండాలని,రామన్న సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ఏకొల్లు.వేణు,కోట పంచాయతీ సెక్రటరీ నెలవల.రాజశేఖర్ లు ఉన్నారు

# ఆగని ఎమ్మెల్యేల తప్పిదాలు

అనంతపురం, ఆగస్టు 23, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు. వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు.అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.



# స్పోర్ట్స్ న్యూస్

## అతని కోసం శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టడం సరికాదు: సంజయ్ మంజ్రేకర్

భారత సెలెక్షన్ కమిటీపై మాజీ క్రికెటర్, వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు కల్పించకపోవడాన్ని తప్పుబట్టాడు. శుభ్‌మన్ గిల్ కోసం శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టడం సరికాదని మండిపడ్డాడు. ఆసియా కప్ 2025 కోసం అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ సూర్యకుమార్ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వగా.. శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. దాంతో సెలెక్షన్ కమిటీపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.తాజాగా ఈ జట్టు గురించి మాట్లాడిన సంజయ్ మంజ్రేకర్.. శ్రేయస్ అయ్యర్ అత్యుత్తమ ప్రదర్శకు రివార్డ్‌గా నిరాశే మిగిలిందన్నాడు. 'ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన భారత టీ20 జట్టులో శ్రేయస్ అయ్యర్ లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. గతంలో దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే కారణంతో అతన్ని భారత జట్టు నుంచి తప్పించారు. కానీ ఆ నిర్ణయం శ్రేయస్ అయ్యర్‌పై తీవ్ర ప్రభావం చూపింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో సిరీస్‌కు రీఎంట్రీ ఇచ్చినప్పుడు అతను ఎప్పుడూ లేనంత అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. జట్టులో నుంచి తప్పించలేని పరిస్థితిని తీసుకొచ్చాడు.ఆ సిరీస్‌లో అతను ఒక్క తప్పు కూడా చేయలేదు. ఆ తర్వాత అదే ఫామ్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ కొనసాగించాడు. 50కి పైగా సగటు, 170కి పైగా స్ట్రైక్ రేట్‌తో తన జట్టుకు అసాధారణ విజయాలు అందించాడు. అతనిలా నిలకడగా రాణించిన బ్యాటర్ మరకొరు లేరు. కానీ అతని అద్భుత ప్రదర్శనకు రివార్డ్‌గా నిరాశే ఎదురైంది. భారత టీ20 జట్టులో చోటే దక్కలేదు. ఒక ఫార్మాట్‌లో రాణించిన ఆటగాడిని మరో ఫార్మాట్‌లోకి ఎంపిక చేసే ధోరణి ఏంటో నాకు అస్సలు అర్థం కాదు. ఇది ఈ మధ్యే కాదు చాలా రోజులుగా చూస్తున్నా.టెస్ట్ మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిని టీ20ల్లోకి తీసుకోవడం వెనుక ఉన్న లాజిక్ ఏంటో నాకు అస్సలు అర్థం కావడం లేదు. ఇది ఏ విధంగా సమంజసంగా అనిపించదు. గత కొన్ని నెలలుగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడిని పక్కనపెట్టి.. పూర్తిగా భిన్నమైన ఫార్మాట్‌లో రాణించిన ఆటగాడిని సెలెక్ట్ చేయడం సరికాదు. టీ20ల్లో రాణించిన ఆటగాడిని ఎంపిక చేయాలి. టెస్ట్ క్రికెట్‌లో బాగా ఆడాడని, టీ20 జట్టులోకి తీసుకోవడం.. అది కూడా శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాడిని పక్కన పెట్టి ఎంపిక చేయడం సరైన నిర్ణయం కాదు.'అని శుభ్‌మన్ గిల్ ఎంపికపై సంజయ్ మంజ్రేకర్ పరోక్ష వ్యాఖ్యలు చేశాడు.






## రోహిత్, ధోనీది కాదు.. ఆ క్రెడిట్ విరాట్ కోహ్లిదే: వీరేంద్ర సెహ్వాగ్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో ఫిట్‌నెస్ విప్లవాన్ని తీసుకొచ్చిన సారథి విరాట్ కోహ్లి మాత్రమేనని కొనియాడు. ఈ తరం క్రికెట్‌లో అత్యంత ఫిట్టెస్ట్ క్రికెటర్ విరాట్ కోహ్లి అని అభిప్రాయపడ్డాడు. కోహ్లి కారణంగానే భారత క్రికెట్‌లో కుర్రాళ్లంతా ఫిట్‌గా ఉండాలనుకుంటున్నారని తెలిపాడు. విరాట్ కోహ్లి సారథ్య బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాడు.యో యో టెస్ట్‌తో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తరుచూ పరీక్షించేవారు. ఎంత పెద్ద ఆటగాడైనా సరే యో యో టెస్ట్ పాసవ్వకపోతే జట్టులో చోటు దక్కేది కాదు. దాంతో కోహ్లి సారథ్యంలో భారత అసాధారణ విజయాలను అందుకుంది. ఫిట్‌నెస్ సూత్రాన్ని ముందుగా తాను పాటించిన కోహ్లి.. కఠిన వ్యాయామాలతో పాటు డైట్‌తో ఫిట్‌నెస్ ఫ్రీక్‌గా మారాడు. సహచర ఆటగాళ్లకు ఆదర్శంగా నిలిచాడు. ఫిట్‌గా ఉండటంతోనే కోహ్లి గాయాల బారిన పడకుండా తన కెరీర్‌ను కొనసాగించాడు. తన 17 ఏళ్ల కెరీర్‌లో గాయాలతో కోహ్లి ఇబ్బంది పడి మ్యాచ్‌కు దూరమవ్వడం చాలా తక్కువ.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సెహ్వాగ్ కోహ్లి ఫిట్‌నెస్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ప్రపంచ క్రికెట్‌లోనే ఫిట్‌నెస్ ట్రెండ్‌ను కోహ్లి ప్రారంభించాడు. భారత క్రికెట్‌లోకి కూడా ఫిట్‌నెస్ సంప్రదాయాన్ని తీసుకొచ్చాడు. ఈ తరంలో అతనే అత్యంత ఫిట్టెస్ట్ క్రికెటర్. ఈ రోజుల్లో ప్రతీ యంగ్ క్రికెటర్ ఫిట్‌గా ఉండాలనుకుంటున్నాడంటే దానికి కారణం విరాట్ కోహ్లి'అని సెహ్వాగ్ కొనియాడాడు.యూఏఈ వేదికగా జరిగే ఆసియా కప్ 2025లో భారత్ విజేతగా నిలుస్తుందని సెహ్వాగ్ జోస్యం చెప్పాడు. 'ఆసియా కప్ టోర్నీకి యువ, అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన జట్టును సెలెక్టర్లు ఎంపిక చేశారు. భారత జట్టు అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉంది. సూర్య భయం లేని కెప్టెన్. అతని సారథ్యంలో టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తుంది. సూర్య ఆలోచన విధానం టీ20 ఫార్మాట్‌కు సరిగ్గా సరిపోతుంది. జట్టు మొత్తం అదే వైఖరి కనబరిస్తే టీమిండియా మరోసారి ఆసియా కప్ ఛాంపియన్స్‌గా నిలుస్తుంది.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టీ20 టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడుతున్నాయి. సెప్టెంబర్ 9న యూఏఈతో, 14న పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఇప్పటికే ఈ టోర్నీ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. బుమ్రా, శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వగా.. శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం దక్కలేదు.



## ఆసియా కప్‌కు ముందు టీమిండియాకు షాక్.. ఆస్పత్రిలో చేరిన స్టార్ క్రికెటర్?

ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్‌కు సంబంధించి ఆందోళన కలిగించే వార్తలు వెలుగులోకి వచ్చాయి. టోర్నమెంట్ ప్రారంభం కావడానికి కొన్ని వారాల ముందు సంజు శాంసన్ ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది. ఈ వార్త అభిమానులలో, భారత క్రికెట్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది."కేరళక్రికెట్ లీగ్ (ఐఅఒ)"లో కొచ్చి బ్లూ టైగర్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న సంజు శాంసన్, ఆగస్టు 21న మధ్యాహ్నం 3 గంటలకు ఆస్పత్రిలో ఉన్నారని ఆయన భార్య చారులత రమేష్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో వెల్లడించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. అదే రోజు రాత్రి 7:45 గంటలకు సంజూ శాంసన్ కేరళ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఇది అభిమానులలో ఆందోళనను రేకెత్తించింది. మ్యాచ్‌లో సంజు శాంసన్ మైదానంలో ఉండడం, ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు చూపించినప్పటికీ, ఆసుపత్రికి వెళ్లడానికి గల కారణంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి.ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నప్పటికీ, సంజు శాంసన్ తన బాధ్యతను నిర్వర్తించారు. కేసీఎల్ 2025లో అదానీ త్రివేంద్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు శాంసన్ జట్టు కొచ్చి బ్లూ టైగర్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో శాంసన్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే, ఈ నెల ప్రారంభంలో గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగిన ఒక ఫ్రెండ్లీ టీ20 మ్యాచ్‌లో సంజు 36 బంతుల్లో 54 పరుగులు చేసి అద్భుతంగా ఆడాడు.సంజు శాంసన్ ఆస్పత్రిలో ఎందుకు చేరారనే విషయంపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఒకవేళ అతని గాయం తీవ్రమైనదే అయితే అది టీమిండియాకు, సెలెక్టర్లకు ఒక సమస్యగా మారవచ్చు. ఆసియా కప్‌లో సంజు శాంసన్ అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. అతని ఆరోగ్యంపై స్పష్టత లేకపోవడం జట్టు ప్రణాళికలను ప్రభావితం చేయవచ్చు.





## అయ్యరే కెప్టెన్ అనుకున్నా.. ఇంత కంటే పిచ్చి నిర్ణయం లేదు: మాజీ క్రికెటర్



ఆసియా కప్ 2025 టోర్నీకి ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాల్సిందని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నాడు. తాజాగా పంజాబ్ కింగ్స్ అసిస్టెంట్ కోచ్ బ్రాడ్ హాడిన్ కూడా భారత సెలెక్టర్ల తీరును తప్పుబట్టాడు. అయ్యర్‌ను సెలెక్ట్ చేయకపోవడానికి మించిన పిచ్చి నిర్ణయం లేదన్నాడు. కెప్టెన్ లాంటి ప్లేయర్‌ను పక్కన పెట్టడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.శ్రేయస్ అయ్యర్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. యూఏఈ వేదికగానే జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. అలాంటి ఆటగాడికి టీ20 ఫార్మాట్‌లో అవకాశం లేదని సెలెక్టర్లు పక్కన పెట్టారు.తాజాగా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడిన బ్రాడ్ హాడిన్ భారత సెలెక్టర్లపై విమర్శలు గుప్పించాడు. 'శ్రేయస్ అయ్యర్‌ను ఎందుకు చేయలేదో అర్థం కావడం లేదు. అతను మూడు ఫార్మాట్లు ఆడగలిగే ప్లేయర్. అతనికి అసాధారణమైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. ఒత్తిడిలోనూ నిలకడగా బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉంది. అతని బ్యాటింగ్ స్టైల్ వేరు. మిడిలార్డర్‌లో అతనికి మించిన ఆటగాడు మరొకరు లేరు. తొలుత అతని పేరు సెలెక్షన్ జాబితాలో లేకపోవడం చూసి గాయపడ్డాడని అనుకున్నా. కానీ అతడిని కావాలనే తప్పించారని తర్వాత తెలిసింది. నిజంగా ఇదొక వింత నిర్ణయం. ఎందుకంటే అయ్యర్ ఒక టీమ్ మ్యాన్. నిజానికి అతనే కెప్టెన్ అవుతాడనుకున్నా. అలాంటి ఆటగాడికి జట్టులోనే చోటే దక్కలేదు.'అని బ్రాడ్ హాడిన్ చెప్పుకొచ్చాడు.శ్రేయస్ అయ్యర్ భారత తరఫున చివరి టీ20ని డిసెంబర్ 2023లో ఆడాడు. దేశవాళీ క్రికెట్‌ను విస్మరించాడనే కారణంగా 2024-25 సీజన్‌లో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించారు. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటి భారత వన్డే జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసి తిరిగి బీసీసీఐ కాంట్రాక్ట్ అందుకున్నాడు.

## చాహల్ పోస్ట్ కాపీ కొట్టిన ఆర్‌జే మహ్‌వశ్.. మళ్లీ తెరపైకి డేటింగ్ వ్యవహారం!

ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయోన్సర్ ధనశ్రీ వర్మ తో విడాకుల అనంతరం టీమ్ఇండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్ (ఖీఏ ఓజీఫ్త్రలజీబప్త్ర)తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. గత ఏడాది దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తూ మరో కొత్త పోస్ట్ పెట్టింది మహ్‌వశ్.ఇటీవల క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఒక మ్యాచ్‌కి ముందు మ్యాచ్ డే జై మాతాజీ( అంటూ పోస్ట్ పెట్టగా.. ఖీఏ మహ్వాష్ కూడా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో చాహల్ పెట్టిన క్యాప్షన్‌తో పోస్ట్ పెట్టింది. ఖీఏ మహ్వాష్, తాను సహ-యజమానిగా ఉన్న ఛాంపియన్స్ లీగ్ ు10 టీమ్ 'సుప్రీమ్ స్ట్రైకర్స్' మ్యాచ్ సందర్భంగా మ్యాచ్ డే జై మాతాజీపోస్ట్ చేసింది. దీంతో వీరిద్దరూ మధ్య సీక్రెట్ రిలేషన్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.ధనశ్రీ 2020 డిసెంబర్ 22న చాహల్‌ను వివాహం చేసుకుంది. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇద్దరి మధ్య వచ్చిన మనస్పర్థలు విడాకులకు దారి తీశాయి. 2020లో వీరి వివాహం జరగగా 2022 నుంచే ఈ ఇద్దరూ విడివిడిగా ఉంటున్న ఈ జంట ఈ ఏడాది ఫిబ్రవరిలో ముంబై ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక ఈ ఏడాది మార్చి 20న వీరికి విడాకులు మంజూరయ్యాయి.

## కొత్త ఫార్మాట్‌లో ప్రో కబడ్డీ

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఆగస్ట్ 29న విశాఖపట్నం వేదికగా కబడ్డీ కూత మొదలవ్వనుంది. అయితే ఈసారి ప్రొ కబడ్డీ సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులను మరింత అలరించేలా లీగ్ ఫార్మాట్‌లో నిర్వాహకులు మార్పులు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు, మార్చిన నిబంధనలను ప్రొకబడ్డీ శుక్రవారం వెల్లడించింది. కొత్త రూల్స్ ప్రకారం.. ఇక నుంచి ప్రొకబడ్డీ లీగ్‌లో టై అనే మాటే వినబడదు. క్రికెట్‌లో సూపర్ ఓవర్ తరహాలో కబడ్డీలో గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం రాబట్టనున్నారు. గతంలోనూ ఈ రూల్‌ను ప్లే ఆఫ్స్ అమలు చేశారు. కానీ ఈ సారి లీగ్ దశ నుంచే గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం తేల్చనున్నారు.మ్యాచ్ టై అయితే గోల్డెన్ రైడ్ రూల్ అమల్లోకి వస్తుంది. ఫలితం తేల్చేందుకు ప్రతీ జట్టుకు ఐదు రైడ్ అవకాశాలను ఇస్తారు. అత్యధిక పాయింట్స్ సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఐదు రైడ్స్ ముగిసినా స్కోర్లు సమమైతే మళ్లీ గోల్డెన్ రైడ్ రూల్ అమలు చేస్తారు. ఇందులో ఇరు జట్లకు చెరో రైడ్ ఇస్తారు. ఏ జట్టు అయితే ముందు పాయింట్ సాధిస్తుందో ఆ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఒక జట్టు మొదటి రైడ్‌లో పాయింట్ సాధిస్తే, ఆ జట్టే విజేత అవుతుంది. రెండో జట్టుకు రైడ్ అవకాశం ఇవ్వరు. మొదటి రైడ్‌లో పాయింట్లు రాని పక్షంలోనే.. రెండో జట్టుకు రైడ్ అవకాశం వస్తుంది. ఈ రైడ్స్‌లో కూడా ఫలితం తేలకపోతే, విజేతను టాస్ ద్వారా నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు రెండు పాయింట్స్ లభిస్తాయి.ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్-1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది.ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ -2 ఆడుతుంది. ఎలిమినేటర్-2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది. ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్-2 ఆడుతుంది. క్వాలిఫయర్-2 విజేత ఫైనల్‌కు చేరుతుంది.విశాఖ పట్నం, జైపూర్, చెన్నై, ఢిల్లీ వేదికగా నాలుగు దశల్లో ఈ టోర్నీ జరగనుంది. లీగ్ దశలో మొత్తం 108 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రతీ మ్యాచ్ 18 మ్యాచ్‌లు ఆడుతుంది.



బరిలో 12 జట్లు..

ఈ సారి మొత్తం 12 జట్లు తలపడుతున్నాయి. హరియాణ స్టీలర్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, పట్నా పైరేట్స్, యు ముంబ, జైపూర్ పింక్ పాంథర్స్, తెలుగు టైటాన్స్, పుణెరి పల్టాన్, తమిళ్ తలైవాస్, బెంగాల్ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్, బెంగళూరు బుల్స్.


# డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు




డయాబెటిస్.. ఈ దీర్ఘకాళిక వ్యాధి బారిన పడితే దీన్ని వదిలించుకోవడం చాలా కష్టం. ఈ మధ్య చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు. దీన్ని నియంత్రణలో ఉంచుకోవడానికి రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. జీవితాంతం తీవ్ర ఇబ్బంది పెట్టే ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలంటే ముందుగానే దీని గురించి అవగాహన పెంచుకోవాలి. అలాగే ఈ వ్యాధి పట్ల నెలకొన్న అపోహల గురించి తెలుసుకోవడం కూడా ముఖ్యమే. మరి ఈ అపోహలేవో ఇప్పుడు తెలుసుకుందాం. చక్కెర తినకపోతే డయాబెటిస్ రాదు! అధిక చక్కెర తీసుకోవడం హానికరం కానీ ఇది డయాబెటిస్ కు దారి తీసే ఏకైక కారణం అని చెప్పడం తప్పు. టైప్ 1 మధుమేహం జెనిటిక్స్, ఇతర కారకాల వల్ల వస్తుంది. టైప్ – 2 మధుమేహం పేలవమైన లైఫ్ స్టైల్ వల్ల వస్తుంది. కేలరీలు అధికంగా ఉండే ఆహారం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అధిక బరువు ఉండడం వల్ల టైప్ – 2 మధుమేహం వచ్చే అవకాశం పెరుగుతుంది ఇండియన్ టాయిలెట్ ఊా వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి?ఇండియన్ టాయిలెట్ ఊా వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి? మధుమేహం వస్తే ప్రాణాలేం పోవు! అలాగే మధుమేహం ప్రాణాంతకం కాదనే ఓ అపోహ ఉంటుంది. కానీ ఏ రకమైన మధుమేహం అయినా సరిగా నియంత్రణలో ఉంచుకోకపోతే ప్రాణాలకే ముప్పు రావచ్చు. ఆయుష్ష తగ్గి జీవితం నరకంగా మారవచ్చు. లావుగా ఉన్న వాళ్లకే డయాబెటిస్ వస్తుంది! లావుగా ఉన్న వాళ్లకి డయాబెటిస్ ఎక్కువగా వస్తుందని అనుకుంటారు. కానీ సన్నగా ఉన్న వారు కూడా చక్కెర వ్యాధి బారిన పడతారు ఊబకాయం అనేది టైప్ – 2కి లేదా ఇతర డయాబెటిస్ కు ప్రత్యక్ష కారణం కాదు. కానీ ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన బరువును మెయింటైన్ చేయాలి. అలాగే తప్పనిసరిగా వ్యాయామం చేస్తే మంచిది. సరైన వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు మధుమేహ వ్యాధి గ్రస్తులు పలు రకాల పండ్లను తినొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదు! అన్ని రకాల మధుమేహం ఒకటేనని చాలా మంది భావిస్తారు. అన్నిటికీ ఒకే చికిత్స అని అనుకుంటారు. కానీ అది తప్పు. ఇక టైప్ 1, టైప్ 2, గెస్టేషనల్ డయాబెటిస్ వంటి రకరకాల మధుమేహ వ్యాధులు చాలా మందిని ప్రపంచ వ్యాప్తంగా వేధిస్తున్నాయి. టైప్ – 2 డయాబెటిస్ మన దేశంలో చాలా కామన్ అయిపోయింది. ఎక్కువ మంది ఈ వ్యాధతోనే బాధపడుతున్నారు. వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు..వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు.. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఃనీశ్రీటబనిఎ ఎవశ్రీబీణబీ ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

# ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!

ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడిఅనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే?ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే? ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (ఖఅూ) వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టుకోవడం వల్ల జుట్టు మరింత దెబ్బతింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...!పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...! ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. కొబ్బరి నూనె ఉపయోగించండి కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ మరియు తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు. కలబంద కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి. అర్గన్ నూనె ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి లేదా పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్-ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు



సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి. ఉల్లిపాయ రసం ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను కలపండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.

# ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడు ఈ తప్పులు చేయకండి...లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది. ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి! జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు. జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు. అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది. తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి.

# విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు కుల, మతాలతో సంబంధం లేకుండా వారి వారి సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తుంటారు. అందులో కొన్ని మనకు చాలా వింతగా, విచిత్రంగా అనిపిస్తుంటాయి. కొన్ని ఆచారాలు చూస్తే ఇదేంటి ఇలా చేస్తున్నారు అని మనసులో అనిపిస్తుంది. అవి పాటించే వారికి కొత్తగా అనిపించకపోయినా, కొత్తగా చూసే వారికి వింతగా అనిపించడం సహజం. అలాంటి కొన్ని భారతీయ ఆచారాలను విదేశీయులు చూస్తే వింతగా ఫీలవ్వడం పక్కా. విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.కాళ్లను తాగి ఆశీస్సులు తీసుకోవడం: భారత దేశ వ్యాప్తంగా పాటించే ఆచారం ఇది. పెద్దల ఆశీస్సులు తీసుకోవడానికి వంగి వారి కాళ్లకు తాకుతాం. వాళ్లు మన తలపై చేయి పెట్టి దీవిస్తుంటారు. పెద్దలకు మనం ఇచ్చే గౌరవం కూడా. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా కాళ్లు తాకి ఆశీర్వాదాలు అడుగుతాం. అయితే విదేశాల్లో ఇలా పెద్దలను ప్రత్యేకంగా గౌరవించే ఆచారం ఉండదు. మరి ఇది వారికి వింతగానే అనిపిస్తుంది కదా.. పెద్దలను పిలిచేటప్పుడు బంధుత్వం కలపడం: పెద్దలను పిలిచేటప్పుడు అంకుల్, ఆంటీ, తాత అంటూ సంబోధిస్తూ పిలవడం మనకు చాలా సహజం. వారితో ఎలాంటి బంధుత్వం లేకపోయినా, వారిని చూడటం అదే తొలిసారి అయినప్పటికీ అలా అంకుల్, ఆంటీ అని పిలవడం మనకు చిన్నప్పటి నుంచి అలవాటైన పిలుపు. తల్లిదండ్రులతో కలిసి ఉండటం: చాలా దేశాల్లో తల్లిదండ్రులతో కలిసి ఒకే ఇంట్లో ఉండటం అనేది ఉండదు. ఒక వయస్సు వచ్చాక పిల్లలు ఇల్లు వదిలి వెళ్లిపోతుంటారు. ప్రత్యేక సందర్భాల్లో, శుభకార్యాల వేళ మాత్రమే అందరూ కలుస్తుంటారు. భారత్ లో మాత్రం తల్లిదండ్రులతో కలిసి జీవించడం సహజం. నీటితో శు




భ్రం చేసుకోవడం: చాలా దేశాల్లో టాయిలెట్‌కు వెళ్తే టాయిలెట్ పేపర్ వాడి శుభ్రం చేసుకుంటారు. భారత్ లో మాత్రం నీటిని వాడతారు. ఇక్కడ పేపర్లు వాడటం వింత, అక్కడి వారికి నీటిని వాడి శుభ్రం చేసుకోవడం వింత. కుల విధానం: భారత్ లో ఎన్నో మతాలు, ఆ మతాల్లో వివిధ కులాలు. విదేశాల్లో క్లాస్ సిస్టమ్ ఉంటుంది. కానీ క్యాస్ట్ సిస్టమ్ ఉండదు. మన దగ్గరు స్థాయి భేదం ఉండదు కానీ, కుల భేదం ఉంటుంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లు: పెద్దలు పెళ్లి కుదర్చడం మన దగ్గర చాలా సహజం. అయితే విదేశాల్లో కాదు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన పిల్లలు ఎవరికి నచ్చిన వారిని వాళ్లు చేసుకుంటారు. పెళ్లికి తల్లిదండ్రులను అతిథులుగా ఆహ్వానిస్తారు. ఈ మధ్య కాలంలో ప్రేమ పెళ్లిళ్లు పెరిగినప్పటికీ.. కుటుంబసభ్యుల అనుమతి కోసం ప్రయత్నించడం సహజం. ప్రేమ పెళ్లి కూడా పెద్దలకు నచ్చాలని భావిస్తాం. వాళ్లు ఒప్పుకుంటారా, లేదా అనేది వేరే విషయం. డ్రై డే: మన దగ్గర గాంధీ జయంతి రోజు, పెద్ద పెద్ద పండగల రోజు ప్రభుత్వ సెలవు ప్రకటిస్తుంది. కానీ ఆరోజు వైన్ షాపులకు కూడా సెలవు ఇస్తుంది. పబ్లిక్ హాలిడే రోజుల్లో మద్య నిషేధం మన దగ్గరే ఉంటుంది.

# లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్, ఉమ్మితో అమ్మతనం తెలుసుకోవచ్చు

ఇప్పటి వరకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవాలంటే మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉండే ప్రెగ్నెన్సీ కిట్లతో యూరిన్ డ్రాప్ వేసి తెలుసుకునే సౌకర్యం ఉండేది. దాంతో పాటు రక్త పరీక్ష ద్వారా కూడా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవచ్చు. తాజాగా శాస్త్రవేత్తలు నోటి లాలాజలంతో




ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునేలా వైద్యరంగంలో విప్లవాత్మకమైన కిట్ ను ఆవిష్కరించారు. ఈ కింట్ తాజాగా యూకేలో, ఐర్లాండ్ లో అందుబాటులోకి వచ్చింది. మరింత తేలికగా పరీక్ష చేసుకునే వీలు: ఇలా లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే కిట్ రావడం ప్రపంచంలోనే ఇది తొలిసారి. ఇప్పటి వరకు మూత్రం లేదా రక్తంతోనే ప్రెగ్నెన్సీ వచ్చిందో లేదో నిర్ధారించేవారు. ఈ కొత్త కిట్ అందుబాటులోకి రావడంతో మరింత తేలికగా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే అవకాశం వచ్చింది. ఇది సాంప్రదాయ పరీక్షలకు ప్రత్యామ్నాయంగా మారబోతోందని సదరు సంస్థ చెబుతోంది. ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు – అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్!ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు – అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్! జెరూసలేంకు చెందిన స్టార్టప్ కంపెనీ తయారీ: ఈ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ను జెరూసలేంకు చెందిన సాలిగ్నోస్టిక్స్ అనే స్టార్టప్ కంపెనీ అభివృద్ధి చేసింది. ఇది కరోనా టెస్టింగ్ కిట్ లను తయారు చేయడానికి ఉపయోగించే సాంకేతికతపై ఆధారపడి తయారు చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ప్రత్యేకమైన కిట్ ను ఎప్పుడైనా, ఎక్కడైనా సులభంగా వాడే వీలు ఉంటుంది. ఈ కిట్ ను తయారు చేసిన సంస్థ దాదాపు 300 మందిపై క్లినికల్ ట్రయల్స్ చేసినట్లు వెల్లడించింది. 5 నుంచి 15 నిమిషాల్లోనే ఈ కిట్ ఫలితం చూపిస్తుందని తయారీ సంస్థ వెల్లడించింది. ఈయూలో మార్కెట్ కోసం ఇప్పటికే అనుమతి లభించగా.. ఎఫ్‌డీఏ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. థర్మామీటర్‌లా నోట్లో పెట్టుకుంటే చాలు: ఈ ప్రెగ్నెన్సీ కిట్ ను థర్మామీటర్ లా నోట్లు పెట్టుకోవాలి. కింట్ లో వచ్చే స్టిక్ ను నోట్లో పెట్టుకుని కాసేపు ఉంచితే అది లాలాజలాన్ని సేకరిస్తుంది. ఆ తర్వాత దానిని ప్లాస్టిక్ ట్యూబ్ కు బదిలీ చేస్తుంది. అక్కడ బయోకెమికల్ రియాక్షన్ జరుగుతుంది. అనంతరం ఫలితాన్ని వెల్లడిస్తుంది. పిండం అభివృద్ధి చెందడానికి గర్భశయాన్ని సిద్ధం చేయడంలో సహాయపడే ప్రత్యేకమైన హార్మోన్ అయిన ష్ట్రఅఉ(హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్)ని గుర్తించే సాంకేతికతపై ఈ పరీక్ష ఆధారపడి ఉంటుందని సాలిగ్నోస్టిక్స్ కంపెనీ వెల్లడించింది. కచ్చితత్వం ఎంతంటే..: లాలాజలంతో ప్రెగ్నెన్సీ నిర్ధారించే ఈ కిట్ 95 – 97 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుందని తయారీ కంపెనీ పేర్కొంది. సాధారణ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్లు 99 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుంది. అయితే ఈ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ల కచ్చితత్వం.. ఏ సమయంలో టెస్ట్ చేసుకుంటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.




# బాలయ్య వ్యక్తి కాదు.. అందుకే విలన్ గా చేస్తున్నా




నందమూరి బాలకృష్ణ పవర్ హౌస్ లాంటి వారంటున్నారు టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి. బాలకృష్ణ ఒక వ్యక్తి కాదని, ఆయనొక శక్తి అని కామెంట్ చేశారు ఆది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో నాలుగో సినిమాగా అఖండ2 తాండవం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా లో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్నారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆది, బాలకృష్ణతో కలిసి వర్క్ చేయడం, ఆ ఎక్స్‌పీరియెన్స్ గురించి మాట్లాడారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ అని, ఆయన స్క్రీన్ పై ఎలా కనిపిస్తారో, నిజ జీవితంలోనూ ఆయన వ్యక్తిత్వం అలానే ఉంటుందని, ఆయన దృఢ సంకల్పం, కష్టించి పని చేయాలనే తపన ఎంతోమందికి స్ఫూర్తినివ్వడంతో పాటూ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆయన డైరెక్షన్ లో మ్యాజిక్ ఉంది బాలయ్య నుంచి తాను ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పిన ఆది, బోయపాటి శ్రీను డైరెక్షన్ లో ఓ మ్యాజిక్ ఉంటుందని, బాలయ్య- బోయపాటి కాంబోలో సినిమా అంటే అది నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందని, అలాంటి సినిమాలో తనకు ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఆది చెప్పుకొచ్చారు. కాగా బోయపాటి దర్శకత్వంలో ఆది గతంలో నటించిన సందర్భాలున్నాయి. విలన్ పాత్రలకు లిమిట్స్ ఉండవు ఓ వైపు హీరోగా నటిస్తూ కూడా విలన్ పాత్రలు చేయడంపై కూడా ఆది ఈ సందర్భంగా మాట్లాడారు. మనిషిలో మంచీ, చెడూ రెండూ ఉంటాయని, పాజిటివ్ పాత్రలు మాత్రమే చేస్తుంటే కొంతకాలానికి వాటిపై ఇంట్రెస్ట్ తగ్గుతుందని, కానీ విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి లిమిట్స్ ఉండవని, పైగా విలన్ క్యారెక్టర్ లో నటనకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అందుకే విలన్ క్యారెక్టర్లు ఇంట్రెస్టింగ్ గా ఉంటాయని పేర్కొన్నారు ఆది. ఎక్కువవుతున్న వాయిదా వార్తలు ఇక అఖండ2 విషయానికొస్తే ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ లేటవుతుందని, సినిమా వాయిదా పడటం తప్పదని ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు.



# ఓజిలో స్పెషల్ ఎట్రాక్షన్ అదేనట!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న సినిమాల్లో ఓజి సినిమాపై ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. పవన్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో సినిమా వస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే ఈ సినిమాపై భారీ హైప్ నెలకొనగా, సినిమా నుంచి గ్లింప్స్ వచ్చాక ఆ హైప్ ఇంకాస్త పెరిగింది. అందుకే ఓజికి సంబంధించిన ఎవరు ఎక్కడ కనిపించినా పవన్ ఫ్యాన్స్ సందర్భంతో పన్లేకుండా ఓజి ఓజి అని అరుస్తూ తెగ గోల చేశారు. ఓజి ఫస్ట్ సింగిల్‌కు సూపర్ రెస్పాన్స్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఓజి సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేయగా, రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. అందులో భాగంగానే మొన్నీ మధ్య ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి ఆ సాంగ్ తో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ను అందుకున్నారు. ఓజి సెకండ్ సింగిల్‌గా మెలోడీ ఓజాస్ గంభీర అంటూ సాగే ఫస్ట్ సాంగ్ పవన్ ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకోగా, ఇప్పుడు సెకండ్ సాంగ్ రిలీజ్ కు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఓజి నుంచి రెండో పాటగా మేకర్స్ ఓ మంచి మెలోడీ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్టు సమాచారం. ఈ సాంగ్ లో పవన్ కళ్యాణ్ తో పాటూ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్



కూడా కనిపించనున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఓజి లో ఈ రొమాంటిక్ సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనుందని, ఈ సాంగ్ కు తమన్ ఇచ్చిన ట్యూన్ తో పాటూ పవన్- ప్రియాంకల కెమిస్ట్రీ ఈ సాంగ్ ను స్పెషల్ గా నిలబెడుతుందని టాక్ వినిపిస్తోంది. ఈ మెలోడీ సాంగ్ ను నెక్ట్స్ వీక్ రిలీజ్ చేయనున్నారని, త్వరలోనే ఆ సాంగ్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే వీలుందని తెలుస్తోంది.


# ఇండియన్ సినిమాకు 'వన్ అండ్ ఓన్లీ' మెగాస్టార్..!



మెగాస్టార్ చిరంజీవి అనేది మెగా ఫ్యాన్స్ కి ఒక ఎమోషన్. ఇండియన్ సినిమా హిస్టరీలో చిరంజీవికి ప్రత్యేకమైన పేజీలు ఉంటాయి. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చి తనకంటూ మెగా అభిమానుల సంద్రాన్నే ఏర్పాటు చేసుకున్నారు ఆయన. యాక్టర్ అవ్వాలనుకున్న కల సాకారం చేసుకునేందుకు ప్రతి అవకాశాన్ని వదులుకోకుండా వాడుకున్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ముందు చిన్న చిన్న పాత్రలు చేసి ఆ తర్వాత సైడ్ రోల్స్, విలన్ రోల్స్ చేసి అక్కడ టాలెంట్ చూపించి లీడ్ రోల్స్ చేస్తూ వచ్చారు. కెరీర్ తొలినాళ్లలో.. చిరంజీవి 1978లో కెరీర్ ప్రారంభించారు. ఆయన కెమెరా ముందుకు వెళ్లింది పునాదిరాళ్లు అయినా ముందు రిలీజైంది మాత్రం ప్రాణం ఖరీదు సినిమా. బాపు, కె.బాలచందర్ లాంటి డైరెక్టర్స్ తో కెరీర్ తొలినాళ్లలో పనిచేసిన చిరంజీవి తన కెరీర్ ని ఎలా మలచుకోవాలో డిసైడ్ అయ్యారు. అదే క్రమంలో పున్నమి నాగు, కోతల రాయుడు, మొగుడు కావాలి సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించారు. అదే దారిలో చట్టానికి కళ్లులేవు, న్యాయం కావాలి, ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య, అభిలాష, మంచు పల్లకి సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు చిరంజీవి. ఐతే చిరంజీవి కెరీర్ ని మలుపు తిప్పిన సినిమా ఖైదీ. 1983లో వచ్చిన ఆ సినిమా ఆయన్ను సూపర్ క్రేజ్ తెచ్చింది. చిరంజీవికి తిరుగులేని క్రేజ్.. ఖైదీ సినిమా తెలుగు సినిమాల్లో కొత్త రికార్డులు సృష్టించింది. ఆ సినిమాతో మెగాస్టార్ చిరంజీవికి తిరుగులేని క్రేజ్ వచ్చింది. చిరంజీవి సినిమాల్లో డ్యాన్సులు స్పెషల్ ఎట్రాక్షన్. ఆయన కొత్త కొత్త స్టెప్పులు ఇంట్రడ్యూస్ చేశారు. అలా స్టెప్పులేస్తూ, యాక్షన్ సినిమాలు చేస్తూ బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టారు చిరంజీవి. ప్రాణం ఖరీదు, పునాది రాళ్లు నుంచి భోళా శంకర్ వరకు చిరంజీవి 155 సినిమాల ప్రస్థానం గురించి ఎంత చెప్పినా తక్కువే. చిరంజీవి కేవలం రీల్ హీరో మాత్రమే కాదు రియల్ హీరో కూడా.. ఆపద సమయాల్లో అభిమానులకు అండగా ఉంటారు చిరంజీవి. చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ ద్వారా ఎంతోమందికి జీవితాన్ని అందిస్తున్నారు.




# మెగా విశ్వంభర: 70లో నెవ్వర్ బిఫోర్ స్టైల్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వయసు పెరుగుతున్నా క్రేజ్ అస్సలు తగ్గడం లేదు. ఇకపోతే ఆయన కొత్త సినిమాలు ఒక్కోటి అప్‌డేట్ ఇస్తున్న కొద్దీ హైప్ రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం మెగాస్టార్ వరుస ప్రాజెక్టులలో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఎంటర్‌టైనర్, బాబీతో మరో మాస్ ప్రాజెక్ట్, అలాగే విశ్వంభర అనే సోషియో ఫాంటసీ అడ్వెంచర్ ఇప్పటికే లైన్‌లో ఉన్నాయి. ఈ సినిమాలు అన్ని విభిన్న జానర్స్‌లో ఉండటంతో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ దక్కనుంది. 'బింబిసార' ఫేమ్ వశిష్ట మల్లిడి దర్శకత్వంలో వస్తున్న విశ్వంభర, ఇప్పటికే టాలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమా స్థాయిలోనూ పెద్ద అంచనాలు క్రియేట్ చేసింది. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఫ్యాంటసీ, విజువల్ ఎఫెక్ట్స్‌తో అద్భుతమైన అనుభూతిని అందిస్తుందని మేకర్స్ చెబుతున్నారు.కీరవాణి సంగీతం, భారీ తారాగణం ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. చిరంజీవి 70వ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో చిరంజీవి తన స్టైల్‌కు సిగ్నేచర్ లాంటి డ్యాన్స్ పోజ్‌తో కనిపించడం ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంది. ఫుల్ ఎనర్జీతో, చార్మింగ్‌గా ఉన్న ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటికే రిలీజ్ చేసిన గ్లింప్స్‌తో పాటు ఈ పోస్టర్ కూడా సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది. ఇక ఫ్యాన్స్ ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్స్‌తో విశ్వంభర పోస్టర్‌ను విస్తృతంగా షేర్ చేస్తున్నారు. ఇది మాత్రం మెగా మాస్ బియాండ్ యూనివర్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. చిరంజీవి వయసుతో సంబంధం లేకుండా ఇంత స్టైల్‌గా, యంగ్ లుక్‌లో కనిపించడం నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది. విశ్వంభర సినిమా రిలీజ్ కోసం మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది సమ్మర్ 2026లో ఈ ప్రాజెక్ట్ గ్రాండ్‌గా థియేటర్స్‌కి రానుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**